
క్లుప్తంగా

పదో తరగతి పరీక్షల్లో భవిత విద్యార్థులు



భవిత విద్యార్థికి సహాయంగా పదో తరగతి పరీక్ష రాస్తున్న స్క్రైబ్

పెద్దాపురం: ప్రస్తుతం నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షల్లో స్థానిక భవిత కేంద్రానికి చెందిన 20 మంది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు కేంద్రం నిర్వాహకుడు బి.దుర్గాప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లకు ఓ ప్రకటన విడుదల చేస్తూ చదలాడ, చంద్రమాంపల్లి, కట్టమూరు, కాండ్రకోట హైస్కూళ్లలోని పరీక్షా కేంద్రాలతో పాటు భవిత కేంద్రానికి చెందిన ముగ్గురు, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, లూథరన్ ఎయిడెడ్, సాగర్ హైస్కూల్ పరీక్షా కేంద్రాల్లో ఈ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. శారీరక వైకల్యం కల్గిన విద్యార్థులకు స్క్రైబ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమానాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:

అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758
రమణక్కపేట	9603219368
శ్రీరాంపురం	9603219368
ఉప్పాడ-1	9959218940
ఉప్పాడ-2, 3	7901016867
ఉప్పాడ-4	9866866439
వాకతిప్ప	9533535365
యండలల్లి-1	9398426606
యండపల్లి-2	9573252965

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ

మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447

కూలి కోసం ఎదురుచూపు

- ఎనిమిది వారాలుగా అందని వైనం
- ఇబ్బంది పడుతున్న కూలీలు
- నియోజకవర్గంలో జాబ్ కార్డులు 35,488
- కూలీల సంఖ్య 51,270

కొత్తపల్లి: గ్రామీణులకు వలసల సమస్య తీర్చేందుకు ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తున్నారు. తాజా పరిస్థితుల్లో చేసిన పనికి కూలి అందక 8 వారాలుగా కూలీల కుటుంబాలు మూడంకె వేయాల్సి వస్తోంది. అధికారులను అడిగితే అదిగో ఇదిగో అంటున్నారు తప్పితే చర్యలు శూన్యం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడడంపై కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో కొత్తపల్లి, గొల్లప్రోలు, పిఠాపురంలో 35,488 మందికి జాబ్‌కార్డుదారులు ఉండగా వారిలో 51,270 మంది కూలీలు ఉన్నారు. వారిలో సుమారు 5 వేల మంది నిత్యం ఉపాధి పనులు చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు సైతం లేకపోవడం.. ఇటు ఎనిమిది వారాలుగా చేసిన పనికి కూలి అందకపోవడంతో బ్యాంకు పుస్తకాలు పట్టుకుని డబ్బు జమ అయ్యిందేమో అని బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉపాధి సిబ్బంది నిర్ణయించిన పనిని పూర్తి చేస్తే రోజుకు ఒక్కొక్కరికీ రూ.275 వస్తుంది. రావాల్సిన కూలీపై ఉన్నతాధికారులకు నివేదికను పంపించామని నగదు చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ వారం కూలీలకు అందాల్సిన కూలీ అందేదని కూలీలు చెబుతున్నారు.

నియోజకవర్గ వివరాలు

వివరాలు	కొత్తపల్లి	గొల్లప్రోలు	పిఠాపురం	మొత్తం
జాబ్‌కార్డులు	12,999	8,968	12,521	35,488
కూలీల సంఖ్య	18,963	12,711	19,596	51,270
పని చేసేవారి సంఖ్య	14,724	9,613	13,657	37,994
100రోజులు పూర్తికున్నవారు	419	478	808	1705
ఇప్పటి వరకూ చేసిన పనిదినాలు	445254	359498	454755	1259509



పొన్నాడలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

సకాలంలో సొమ్ము చెల్లించాలి



చేసిన పనికి రావాల్సిన కూలీని సకాలంలో చెల్లించాలి. కొన్ని వారాలుగా నగదు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉంది. ఎండను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగదు త్వరగా అందేలా చూడాలి.

– శివకోటి అప్పలకొండ, పొన్నాడ

అధికారులు ఇదిగో అదిగో అంటున్నారు



చేసిన పనికి వేతనం అడిగితే అధికారులు ఇదిగో అదిగో అంటున్నారు. ప్రతిరోజూ ఎప్పుడు డబ్బులు పడతాయా అని ఎదురు చూస్తున్నాం. ప్రస్తుతం ఎక్కడా వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధి పనులపై ఆధారపడవలసి వస్తుంది.

– బొమ్మిడి గోవిందు, పొన్నాడ

ప్రతి వారం బిల్లు అప్‌లోడ్ చేస్తున్నాం

కూలీలకు అందాల్సిన ఉపాధి నగదు వివరాలను ప్రతి వారం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. సుమారుగా 8 వారాలుగా నగదు అందాల్సి ఉంది. త్వరలోనే ఉపాధి కూలీల ఖాతాలో నగదు జమ అవుతుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మండలంలో రోజుకు సుమారుగా 1500 మంది కూలీలు పనులు చేస్తున్నారు.

– కొండలరావు, ఏపీఓ, ఉపాధిహామీ పథకం

పనులు సకాలంలో పూర్తి చేయండి

పాడా పీడీ చైత్ర వర్షిణి



గొల్లప్రోలు మండలంలో పనులు పరిశీలిస్తున్న పాడా పీడీ చైత్ర వర్షిణి

పిఠాపురం: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) పీడీ చైత్ర వర్షిణి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో చేపట్టిన పనులను ఉపాధి పథకం, పీఆర్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. తొలుత ఆమె పిఠాపురం మండలం కుమారపురంలో చేపట్టిన సీసీ రోడ్డు, మినీ గోకులం, కల్వర్టు పనులను, ఫక్రుద్దీన్‌పాలెంలోని పనులను, హార్టికల్చర్, బండ్ ప్లాంటేషన్, ట్యాంక్ డీసిల్టింగ్ పనులు, కంపోస్ట్ పిట్ తదితర పనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి పథకం కూలీలతో మాట్లాడారు. అనంతరం ఆమె గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. చెందుర్తి, వన్నెపూడి గ్రామాల్లో నిర్మిస్తున్న ఫార్మ్ పాండ్ పనులని పరిశీలించారు. ఈ పరిశీలనలో పీడీ వెంట ఏపీడీ పి.వసంతమాధవి, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గులామ్‌జామ్!

- అంతర పంటగా సాగు
- అధిక దిగుబడితో రైతులు ఖుషీ
- కిలో రూ.60 వరకు ధర
- సేద తీరుతున్న ప్రజలు



కనువిందు చేస్తున్న గులాబ్ జామ్‌లు

పిఠాపురం: వేసవి తాపాన్ని తీర్చి తనువుకు చల్లదాన్ని పంచే ప్రకృతి సహజసిద్ధమైన పండ్లలో గులాబ్ జామ్ (వాటర్ యాపిల్) ఒకటి. ప్రధాన పంటలో అంతర పంటగా దీనిని సాగుచేస్తూ రైతులు అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. బుర్ర హీటెక్కించేసే ఈ కాలంలో ఈ పండ్లకు అత్యంత డిమాండ్ ఉండడంతో ప్రధాన మార్గాల వెంబటి వీటిని విక్రయానికి పెడుతున్నారు. మండలంలో నవఖండ్రవాడలో ఉన్న నర్సరీలో ఈ మొక్కల పెంపకం చేపట్టారు. ఇక్కడ సాగు చేసిన గులాబ్‌జామ్ చెట్లు విరగకాస్తుండడంతో మంచి ఆదాయం వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఒక్కో చెట్టు ఈ సీజన్‌లో అరటన్నుకు పైగా కాపు కాస్తున్నట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం కేజీ రూ.60 వరకు ధర పలుకుతుండడంతో రోజుకు 20 నుంచి 30 కేజీల దిగుబడి వస్తుందని చెబుతున్నారు. ఒక్కో చెట్టు రోజుకు 10 కేజీల వరకు దిగుబడి వస్తుండగా ఇక్కడ మామిడి, కొబ్బరి తోటల్లో అంతర పంటగా వేయడం వల్ల అదనపు ఆదాయం వస్తోందని రైతు అప్పారావు చెబుతున్నారు. గతంలో ఇతర ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన గులాబ్‌జామ్ ప్రస్తుతం స్థానికంగా లభిస్తుండడంతో పలువురు కొనుగోలు చేస్తున్నారు. నర్సరీలలో ఒక్కో మొక్క రూ.150 నుంచి 300 వరకు విక్రయిస్తున్నారు. వివిధ తోటల్లోనే కాకుండా ఇళ్ల వద్ద వీటిని పెంచుతున్నారు. ప్రస్తుతం పిఠాపురం మార్కెట్‌లో ఇవి లభిస్తున్నాయి. ఉప్పాడ, పిఠాపురం రోడ్డులో తాజా గులాబ్‌జామ్‌ల విక్రయాలు జోరందుకున్నాయి. గతంలో కడియం వంటి ప్రాంతాల్లో నర్సరీలలో మాత్రమే దొరికే ఈ మొక్కలు ఇక్కడ అందుబాటులోకి రావడంతో పలువురు కొనుగోలు చేసి తోటల్లోను ఇళ్ల వద్ద పెంచుతున్నారు. ఆరోగ్యకరమైన పండ్లతో పాటు ఆదాయం వస్తుండడంతో అందరూ వీటిపై మొగ్గుచూపుతున్నారు. స్థానికంగా అందుబాటులో ఉండడంతో కొనుగోలుదారులకు అందుబాటు ధరలో దొరుకుతున్నాయి.

ఈటీసీలో మెస్ టెండర్ రగడ



ఈటీసీ వద్ద ధర్నా చేస్తున్న దళిత నాయకులు

సామర్లకోట: ఈటీసీ శిక్షణ కేంద్రంలో భోజనాల మెస్‌కు టెండర్ బాక్సు తెరవకుండానే చివరి నిమిషంలో వాయిదా వేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న మెస్ టెండరుదారు కుక్కల అప్పారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే చినరాజప్ప తనను పిలిచి ఆయన అనుచరునికి టెండర్ ఇస్తామని, తనను తప్పుకోవాలని బెదిరించారన్నారు. మంగళవారం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో కొందరు వారి కొటేషన్లను బాక్సులో వేశారని, మూడు గంటలకు బాక్సు తెరవాల్సి ఉండగా ప్రిన్సిపాల్ రాకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని ఆయన అన్నారు. టెండరుదారుకు వైఎస్సార్ సీపీ దళిత నాయకులు మద్దతు ఇవ్వడంతో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దళిత నాయకులు లింగం శివప్రసాద్, నేతల హరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రిన్సిపాల్ హాజరు కాలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే తన అనుచరునికే టెండర్ ఇచ్చే ఆలోచన ఉంటే పిలిచారని ప్రశ్నించారు. అర్హులకు టెండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

టెండర్ వాయిదా

కాగా మంగళవారం తెరవాల్సిన టెండర్లు వాయిదా వేసినట్టు సిబ్బంది చెప్పడంపై వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ నేతల హరిబాబు అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై కేంద్రం అధికారులను వివరణ కోరగా ప్రిన్సిపాల్ సమక్షంలోనే టెండర్ బాక్స్ తెరవాల్సి ఉందని, అత్యవసర పని వల్ల ఆయన కార్యాలయానికి రాలేదన్నారు. టెండరుదారుల సమక్షంలోనే సీల్ వేశామని, దానిని తాము తెరవడం సాధ్యం కాదన్నారు. టెండర్ బాక్స్ గది వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని తెలిపారు. టెండర్లు పారదర్శకంగా ఉండాలనే టెండర్‌దారుల సమక్షంలో ఓపెన్ చేస్తామని సిబ్బంది తెలిపారు.

పంట కాలువల కబ్జా

- సత్వరం చర్యలు తీసుకోండి
- వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు సాకా



పిఠాపురంలో పంట కాలువపై నిర్మించిన దుకాణం

పిఠాపురం: పట్టణ, పరిసర ప్రాంతాల పరిధిలో పంట కాలువల కబ్జాను వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాకా రామకృష్ణ మంగళవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. కళ్ల ముందే కబ్జాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోడం లేదని, సాగునీటి కాలువలపై కొందరు రాజకీయ నాయకుల అండతో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. మూత పడుతున్న పంట కాలువలను పరిశీలించి వెంటనే వాటిపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కబ్జాల వల్ల ఏలేరు నీరు వదిలినప్పుడు వరద నీరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు మునిగి ఇళ్లల్లోకి నీరు వచ్చి స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజీలలో నీరు సైతం పంట కాలువల్లోకే వెళ్లాల్సి ఉండగా రోడ్లపై ప్రవహిస్తోందన్నారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు, నీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులు పట్టించుకోడం లేదన్నారు. దీనిపై ఇప్పటికే పలు ఫిర్యాదులు ఇచ్చామని ప్రస్తుతం పాడా అధికారులతో పాటు నీటిపారుదల, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై చర్యలు తీసుకోక పోతే వ్యవసాయ కార్మిక సంఘం తరఫున తీవ్ర ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.



పిఠాపురంలో పంట కాలువపై వేసిన శ్లాబ్



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న రామకృష్ణ

టిడ్కోలో అంధకారానికి చెక్

- అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు
- స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు

సాక్షి ఇంపాక్ట్

సామర్లకోట: స్థానిక పిఠాపురం రోడ్డులో ఉప్పువారి సత్రం ఎదురుగా ఉన్న టిడ్కో గృహ సముదాయంలో ట్రాన్స్‌కో అధికారులు అదనపు ట్రాన్సుఫార్మర్లు ఏర్పాటు చేసి అంధకారానికి చెక్ పెడుతున్నారు. ఈనెల 14వ తేదిన 'అంధకారంలో టిడ్కో కాలనీ' అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. 20 బ్లాక్‌లతో 640 ఇళ్ల సముదాయంతో టిడ్కో ఇళ్లు నిర్మించారు. ప్రతి బ్లాక్‌కు 32 ఇళ్లు ఉండగా నాలుగు బ్లాక్‌లకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ మాత్రమే ఏర్పాటు చేయడంతో లోఓల్టేజ్ సమస్యను ఎదురవుతోంది. దీనికి తోడు వీధిలైట్లు లేక పోవడంతో సాక్షి కథనానికి అధికారులు స్పందించి మంగళవారం ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. దీంతో టిడ్కోవాసులు అధికారులను అభినందిస్తున్నారు. అయితే విద్యుత్ స్తంభాల సంఖ్య పెంచాలని, ఈ మేరకు మున్సిపల్ అధికారులు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కొరుతున్నారు. అలాగే పోలీసు అధికారులు ఆయా కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలపై నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.



సామర్లకోట టిడ్కో గృహ సముదాయంలో ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్

పట్టణ పరిధిలో యువతకు సబ్సిడీ రుణాలు

సామర్లకోట: పట్టణ పరిధిలో కుల వృత్తులు చేసుకొనే బీసీ కులాల వారికి, ఆర్థికంగా వెనుకబడిన వారికి 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలలో డి ఫార్మసీ చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలను బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే చేతి వృత్తి చేసుకునే బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన ఆర్య వైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మణ కులాల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందుతాయన్నారు. అలాగే కాపు, ఒంటరి, తెలగ, బలిజ కులాలకు చెందిన వారికి రుణాలు ఇవ్వడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 22 తేదీలోగా ఆన్‌లైన్‌లో విద్యార్హత సర్టిఫికెట్లు, కుల, ఆదాయ సర్టిఫికెట్లతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి కులధ్రువీకరణ పత్రాలతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సచివాలయం నుంచి పొందాల్సి ఉంటుందన్నారు. కాపు కార్పొరేషన్ నుంచి 30 యూనిట్లు, బీసీ కార్పొరేషన్ నుంచి 31 యూనిట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ నుంచి ఒకటి, బ్రాహ్మణ కార్పొరేషన్ నుంచి ఒకటి, కమ్మ కార్పొరేషన్ నుంచి ఒకటి, ఈబీసీ కార్పొరేషన్ నుంచి ఒకటి యూనిట్లు మంజూరు చేయనున్నట్టు కమిషనర్ వివరించారు. 50 శాతం సబ్సిడీ ఆయా కార్పొరేషన్ల నుంచి విడుదల చేయడం జరుగుతుందని, మిగిలిన 50 శాతం బ్యాంకు రుణంగా ఉంటుందన్నారు.

29న కళా ప్రదర్శన

సామర్లకోట: స్థానిక మఠంసెంటర్‌లోని రామాలయ ఆవరణలో ఉన్న కళావేదికపై ఈనెల 29న కళా ప్రదర్శన ఉంటుందని సకల కళాసమాఖ్య అధ్యక్షుడు బడుగు సీతారామరాజు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఉగాదిని పురస్కరించుకుని చిన్నారుల నృత్యప్రదర్శనలు, ఏకపాత్రాభినయం, నాటికలు ప్రదర్శించనున్నట్టు తెలిపారు. కళాకారులకు పుట్టినిల్లుగా పేరొందిన సామర్లకోటలో కొంత కాలంగా కళాప్రదర్శనలు లేకపోవడంతో వీటికి జీవం పోయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సినీ దర్శకుడు, నిర్మాత, నటుడు కేబీ ఆనంద్ ఆధ్వర్యంలో ఉత్తమ కళాకారులను గుర్తించి ఉగాది పురస్కారాలు అందజేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన చిన్నారులు తమ పేర్లను సకల కళాసమాఖ్యలో నమోదు చేయించుకోవాలన్నారు.

రెండో ఏఈ బాధ్యతల స్వీకరణ



మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ఏఈ నరసింహారావు

సామర్లకోట: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రెండో ఏఈగా నరసింహారావు మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పిఠాపురం మున్సిపాలిటీలో ఏఈగా పని చేసిన నరసింహరావు బదిలీపై సామర్లకోట వచ్చారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్యను కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఇంజినీరింగ్ సెక్షన్‌లో ఇప్పటికే డీఈ శశిధర్, ఏఈగా ఎం.రమేష్ బాబు ఉన్నారు. రెండో ఏఈ బాధ్యతలు స్వీకరించడంతో అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతాయని భావిస్తున్నారు.

పారిశుధ్యం అధ్వానం



నాగులాపల్లి ప్రధాన రహదారిలో చెత్తతో నిండిన డ్రైన్

కొత్తపల్లి: మండలంలోని నాగులపల్లిలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ప్రధాన రహదారులు, ఆలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, డ్రైన్‌లు పూడుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దుర్వాసన భరించలేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలతో ఇబ్బంది పడుతున్నామని తరచుగా ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



రహదారిపై పారుతున్న మురుగునీరు

డ్రోన్‌తో అసాంఘిక శక్తుల ఆటకట్టు

తుని: అసాంఘిక శక్తులను గురించేందుకు డ్రోన్ ఎంతో ఉపయోగకరమని తుని సీఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తుని టౌన్ పోలీస్‌స్టేషన్‌కు డ్రోన్ కెమెరా అందజేయగా, మంగళవారం సీఐ పరీక్షించారు. పట్టణంలో మారుమూల, నిర్మానుష్య ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి, చర్యలు తీసుకుంటామన్నారు. బందోబస్తు సమయంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు డ్రోన్ కెమెరా ఉపయోగపడుతుందన్నారు.

నాణ్యమైన కోకో దిగుబడి సాధించాలి

- ఉద్యాన శాఖ అధికారి విజయలక్ష్మి

తుని రూరల్: కోతల అనంతరం కోకో సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యాన అధికారి జి.విజయలక్ష్మి అన్నారు. మంగళవారం తుని మండలం తేటగుంట గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కోకో రైతులకు కాయల సేకరణ, అనంతరం పంట సంరక్షణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై అవగాహ కల్పించారు. రైతులతో కలిసి క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పక్వానికి వచ్చిన కోకో కాయలను సేకరించడం, మురగబెట్టడం, గింజలు సేకరించి ఎండబెట్టడం, నాణ్యమైన గింజలను విక్రయించడంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పంటకాలం పూర్తయ్యాక కోకో మొక్కల సంరక్షణ, దుక్కులు, కొమ్మల కత్తిరింపు తదితర అంశాలపై రైతులకు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం కిలో కోకో గింజలకు రూ.650 గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్‌ను బట్టి కోకో గింజల గిట్టుబాటు ధరలో వ్యత్యాసం వస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు నాణ్యమైన గింజలను కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. అందుకు అనుగుణంగా ఉత్పత్తులు ఉండాలన్నారు. ప్రతి రైతు నాణ్యమైన గింజలను విక్రయానికి సిద్ధం చేసుకోవాలన్నారు. ఆత్మ మాజీ చైర్మన్ చోడ్రాజు రాంబాబురాజు, రైతులు పాల్గొన్నారు.



తేటగుంటలో కోకో గింజల నాణ్యతను పరిశీలిస్తున్న విజయలక్ష్మి